## స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.15-12-2023 శుక్రవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 13-12-2023. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/174- ది.16-11-2023 గురువారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/175- విజయవాడ నగరపాలక సంస్థలో మొత్తము 32 నెంబర్లు శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులు మంజూరు కాబడియున్నవి. అందులో కేవలం 19 మంది మాత్రమే శానిటరీ ఇన్స్పెక్టర్లుగా పనిచేయుచున్నారు. మిగిలిన 13 మంది పోస్టులు పదోన్నతి, రిటైర్మెంటు మరియు చనిపోవుట వలన ఖాళీలు ఏర్పడినవి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఉత్తర్వులు జి.ఓ.యమ్.యస్.780, తేది.20-11-2008 ప్రకారం శానిటరీ పోస్టుకు అర్హత ఏమనగా "హెల్త్ అసిస్టెంట్ గా రెండు సంవత్సరములు సర్వీసు పూర్తి చేసుకొని ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి డిగ్రీ పాసై మరియు డిప్లమో ఇన్-శానిటేషన్ టెక్నాలజీ కోర్సు పాసై యుండవలెను. అలాగే ఉన్న పోస్టులలో 70% పదోన్నతి ద్వారా మిగిలిన 30%ను డైరెక్టరు రిక్రూట్మెంటు ద్వారా నియమించవచ్చును.

విజయవాడ నగరపాలక సంస్థలో కేవలం 32 నెంబర్లు శానిటరీ ఇన్స్పెక్టరు పోస్టులు మంజూరు కాబడి యున్నవి. అందులో 70% పదోన్నతి క్రింద కేవలం 22 పోస్టులు మాత్రమే వచ్చును. మిగిలిన 10 పోస్టులు డైరెక్టు రిక్రూట్మెంటు క్రింద భర్తీ చేయవలసియున్నది. కావున, 22 పోస్టులకు గాను కేవలం 19 మంది మాత్రమే పని చేయుచున్నారు. ఖాళీగా వున్న 3 శానిటరీ పోస్టులను భర్తీ చేయుటకు గాను హెల్త్ అసిస్టెంట్ క్యాడర్ నుండి అర్హత కలిగిన 12 మంది సీనియారిటీ లిస్టును తయారు చేయడమైనది. జి.ఓ.యం.యస్.నెం.5, తేది.14-01-2003 ప్రకారం యస్.సి.(SC) క్యాడర్ నందు సరిపడినంత (15%) ఉన్నందున, 52వ పాయింట్ జనరల్ కేటగిరి నుండి చూపడమైనది, రోస్టర్ పాయింట్ 56 మరియు 58 నందు అర్హులైన హెల్త్ అసిస్టెంట్లు లేనందున ఖాళీగా చూపబడినది. రోస్టర్ కమ్ సీనియారిటీ ప్రకారం 12 మందిని ప్యానల్ నందు ఉంచుతూ ఈ ప్యానల్ ను ఆమోదించుటకు గాను మరియు జి.ఓ.యమ్.యస్.నెం.780 మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్ మెంటు (F1) డిపార్ట్ మెంటు, తేది.20-11-2008 ననుసరించి శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయుటకుగాను స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

| వరుస నెం. | రోస్టర్ పాయింట్ నెం. | హెల్త్ అసిస్టెంట్ పేరు సర్వశ్రీ | కేటగిరి | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 49 - BC(B) | ఎన్.విజయ రాజు | SC | |
| 2 | 50 - OC | పి.వి.సత్యనారాయణ | BC | |
| 3 | 51 - OC | వై.యన్.కమలాకర్ | SC | |
| 4 | 52 - SC | కుప్పాల నరసింహరావు | BC-D | |
| 5 | 53 - OC | జి.శివ కుమార్ | BC | |
| 6 | 54 - BC(A) | యమ్.శ్యామ్ సుందర్ పిళ్ళై | OC | |
| 7 | 55 - OC | పి.వి.శివాజీ | OC | |

| | | | | |
|---|---|---|---|---|
| 8 | 56 OC–(PHC) | | | |
| 9 | 57 - SC | యన్.జానకి రామ్ | SC | |
| 10 | 58- ST | | | |
| 11 | 59 - OC | వై.ఆదినారాయణ | SC | |
| 12 | 60 - BC (B) | యు.ఆనంద్ కృపాల్ | SC | |
| 13 | 61 - OC | యమ్.శివరామకృష్ణ | BC-A | |
| 14 | 62 - SC | గుర్రం నరసింహారావు | BC-D | |

(ఆర్ సి. ఎఫ్ 2-100255/2023)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.157, తేది.16-11-2023 నందు వాయిదా వేయడమైనది)***

3/176- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.18-10-2023న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.02-11-2023న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన సింగిల్ టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. సెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | Sri Chilakala Durga Sai,<br>S/o. Ch.Chandra Sekhar,<br>A Block No.252,<br>Vambay Colony,<br>Vijayawada-520015.<br>Cell No.9052654099. | 10,84,906/- | 10,90,500/- | 10,90,000/- | 2,71,230/- |

శ్రీ చిలకల దుర్గాసాయి, S/o. చంద్ర శేఖర్, టెండరుదారుడు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.10,90,500/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.5,594/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీ చిలకల దుర్గాసాయి పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును సంవత్సరమునకు రూ.10,90,500/-లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.1,96,290/-లతో కలిపి రూ.12,86,790/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-137179/2018 – E.No.32574)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.173, తేది.16-11-2023 నందు వాయిదా వేయడమైనది)***

4/177- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధి లోని 43వ డివిజన్ నందు VMC కళ్యాణమండపం నందు ఖాళీ ప్రదేశమునకు వాల్ నిర్మించవలసినదిగా కమీషనర్ గారు ఆదేశించియున్నారు.

కావున, అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.29,67,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 43వ డివిజన్ నందు VMC కళ్యాణమండపమునకు కాంపౌండ్ వాల్ నిర్మించుట గురించి.<br>కాంపౌండ్ వాల్ పొడవు : 170.00mt. | 29.67 |
| | మొత్తము | **29.67** |

**అంచనా విలువ రూ.29,67,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.**

(Rc.E6-120826/23)

5/178- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధి లోని 38వ డివిజన్ లోని గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు మరియు గౌరవ 38వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.14-11-2023న పర్యటించారు. వార్డు పర్యటనలో మల్లిఖార్జునపేట గణపతిరావు పార్కు లోని కమ్యూనిటీ హాల్ సందర్శించారు. కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్థులో G.I షెడ్ నిర్మించుట వలన పరిసర ప్రాంత వాసులకు ఉపయోగకరంగా ఉంటుందని అందుపై షెడ్ నిర్మించవలసినదిగా ఆదేశించియున్నారు. ఉన్నతాధికారుల ఆదేశముల ప్రకారం సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారం రూ.40,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 38వ డివిజన్ లో మల్లిఖార్జునపేట గణపతిరావు పార్కు లోని కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్థులో G.I షెడ్ నిర్మించుట గురించి.<br>(24.52m x 7.20m) | 40.00 |
| | మొత్తము | **40.00** |

అంచనా విలువ రూ.40,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-120707/23)

6/179- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం.83 MA&UD, తేది.15-3-1997 మరియు G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా వివిధ మాజీ సైనిక ఉద్యోగులు కోరియున్నారు.

గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ప్రభుత్వమువారి ఉత్తర్వులు నెం.83 MA&UD, తేది.15-3-1997 ప్రకారము గతములో మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి ఒక సొంత భవనమునకు ఆస్థిపన్ను నుండి మినహాయింపు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు.

రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) నందు ఈ క్రింది షరతులకు లోబడి, ఆస్తిపన్నును చెల్లించుట మాజీ సైనికోద్యోగుల వితంతువులు మరియు సర్వీసులో వున్న రక్షణశాఖ సిబ్బందికి చెంది యుండి యజమాని అనుభవించుచున్న ఒక నివాసమునకు మరియు భూములకు కూడా మినహాయించవచ్చును:-

(ఎ) స్వీయ అధీనము : గృహములు అతను లేక ఆమె ఆధీనములో ఉండవలెను. సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది విషయములో అతను విధి నిర్వహణలో ఉన్నప్పుడు అతని కుటుంబ సభ్యుల ఆధీనములో గృహము ఉండవలెను;

(బి) ఒక భవనము/స్థలము మాత్రమే: మాజీ సైనికోద్యోగి/వితంతువు/సర్వీసులో ఉన్న రక్షణ శాఖ సిబ్బంది ఎంపిక చేసుకొనునట్టి ఒకే ఒక్క గృహము/ఆస్తి మాత్రమే ఆస్థి పన్ను నుండి మినహాయింపుకు వర్తించును.

సర్కిల్-2 పరిధిలో ఈ క్రింది తెలిపిన మాజీ సైనిక ఉద్యోగులు ఇంటిపన్ను మినహాయింపు కొరకు అర్జీ దాఖలు చేసియున్నారు. సదరు మాజీ సైనికులు అందరు వారి భవనములలో సొంతముగానే వుండినారు. ఎటువంటి అద్దెదారులకు ఇచ్చి యుండలేదు.

EX-SERVICEMAN PROPERTY TAX EXEMPTION AS ON 01-04-024:

| SL. No. | File No. | Name (Sarvasri) | Assessment No. | Ward No. | Present Half Year Tax Rs. |
|---|---|---|---|---|---|
| 1 | A9-116595/2023 | Sri Uppada Sudarsna Rao | 1073251442 | 44 | 2327/- |

కావున సదరు పై తెలిపిన షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వము వారు జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ గెజిట్ నోటిఫికేషన్ లోని సెక్షన్ 88 సబ్ సెక్షన్ 5(ii) మరియు ప్రస్తుతము అమలు లో ఉన్న G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు ఆస్తిపన్ను 01-04-2024 నుండి మినహాయింపు ఇచ్చుటకు గౌరవ స్థాయి సంఘము వారిని కోరడమైనది.

(Rc.AC2/ A9-116595/2023)

7/180- ది జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్, విజయవాడ రీజియన్, Zone-II వారు వారి లేఖ Rc.No.04/A1/2023, Dt.20-11-2023 నందు ఆఫీసు ఏర్పాటుకుగాను వెలిదండ్ల హనుమంతరాయ షాపింగ్ కాంప్లెక్స్ నందలి 2,000 చ.అడుగుల స్థలమును కేటాయించవలసినదిగా కోరినారు.

అందుపై, విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వెలిదండ్ల హనుమంతరాయ షాపింగ్ కాంప్లెక్స్ (VHR Complex) నందలి మొదటి అంతస్థులో పడమర వైపున 2,566 చ.అడుగుల విస్తీర్ణము గల స్థలము ఖాళీగా వున్నదని, ఆఫీసు ఏర్పాటుకు అనుకూలముగా ఉన్నదని రెవిన్యూ ఇన్స్పెక్టరు-II (ఎస్టేట్స్) వారి రిమార్కుల నందు తెలియజేసియున్నారు.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చ.అ నకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి నిర్ణయించిన అద్దె పై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

అందుపై, ది జాయింట్ ట్రాన్స్ పోర్టు కమీషనర్, విజయవాడ రీజియన్, Zone-II వారు కోరిన విధముగా వెలిదండ్ల హనుమంతరాయ షాపింగ్ కాంప్లెక్స్ (VHR Complex) నందలి మొదటి అంతస్థులో పడమర వైపున 2,566 చ.అడుగుల విస్తీర్ణము గల స్థలము నందు వారి కార్యాలయము ఏర్పాటు చేసుకొనుటకు కేటాయిస్తూ, పై పేర్కొనిన ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి చ.అ నకు రూ.15/-లు చొప్పున, నెలసరి అద్దె రూ.38,490/- (2,566 Sft. X Rs.15/- per Sft.)లుగా నిర్ణయిస్తూ మరియు ప్రతి రెండు సంవత్సరముల బ్లాక్ పీరియడ్ కు కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో అద్దె వసూలు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-120491/2023 – E.No.24882)

8/181- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్దతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచెసియున్నారు మరియూ U.O. Note. Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.10.2023 నుండి 30-11-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిపై చేపట్టబడిన అత్యవసరమైన 38 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.01.10.2023 నుండి 30-11-2023 వరకు నామినేషన్ పద్దతిపై చేపట్టబడిన అత్యవసరమైన 38 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E11-121424/2023)

9/182- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం – 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ ఏరియా నందు సీవరేజ్ పైపు లైనులు, నీటి సరఫరా పైపులైనులను త్రవ్వుట వలన రోడ్డు పాడై కాలనీ వాసులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు మరియు ఈ రోడ్డు ముఖ్యమైన రహదారి అయినందున సింగ్ నగర్ ఫ్లై ఓవర్ నుండి వచ్చు వాహనములు తీవ్రమైన ఇబ్బందులకు గురి

అగుచున్నందున గౌరవ సెంట్రల్ యం.యల్.ఏ గారు, 30వ డివిజన్ కార్పోరేటర్ గారు మరియు కమీషనర్ గారు డివిజన్ నందు పర్యటించి, అచ్చట గల ఇబ్బందుల దృష్ట్యా రోడ్లను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా చేసిన ఆదేశముల మేరకు ఈ క్రింది పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.49.60 లక్షలకు అంచనా వేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Surface with Hot Mix Process to GVR Nagar Main road in 30th division. | 49.60 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.E11-121480/2023)

10/183- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం – 30వ డివిజన్ దావు బుచ్చయ్య కాలనీ ఏరియా నందు సీవరేజ్ పైపు లైనులు, నీటి సరఫరా పైపులైనులను త్రవ్వుట వలన రోడ్లు పాడై కాలనీ వాసులు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారు మరియు ఈ రోడ్డు ముఖ్యమైన రహదారి అయినందున ఇన్నర్ రింగ్ రోడ్ నుండి వచ్చు వాహనములు తీవ్రమైన ఇబ్బందులకు గురి అగుచున్నందున గౌరవ సెంట్రల్ యం.యల్.ఏ గారు, 30వ డివిజన్ కార్పోరేటర్ గారు మరియు కమీషనర్ గారు డివిజన్ నందు పర్యటించి, అచ్చట గల ఇబ్బందుల దృష్ట్యా రోడ్లను అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా చేసిన ఆదేశముల మేరకు ఈ క్రింది పనికి గాను 2023-24 SSR ను అనుసరించి రూ.49.95 లక్షలకు అంచనా వేయడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Surface with Hot Mix Process to Davu Buchaiah Colony Main road in 30th division. | 49.95 |

పైన తెలుపబడిన పనిని వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.E11-121482/2023)

11/184- 30వ డివిజన్ జి.వి.ఆర్ నగర్ నందు నూతనముగా నిర్మించుచున్న ELSR కు అనుసంధానముగా ఏర్పాటు చేయబడుచున్న పంపింగ్ మెయిన్ అలైన్మెంట్ లో ఏలూరు రోడ్ త్రవ్వకమును బి.టి. సర్ఫేసు తో తిరిగి పునరుద్ధరించవలసి వున్నది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Restoration of Pipe line Cutting Trench with BT Hot Mix Road on Eluru Road in Gunadala Area. | 34.16 |

పైన తెలుపబడిన పని అత్యవసరము కావున అంచనా ఖర్చు రూ: 34.16 లక్షలు వి.యం.సి సాధారణ నిధుల నుండి పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E11-121581/2023)

12/185- ఆంధ్రప్రదేశ్ పురపాలక అభివృద్ధి ప్రాజెక్ట్ (APMDP) వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల 110 పురపాలక మరియు నగరపాలక సంస్థల లోని ప్రజల ఆరోగ్యము పెంపొందించుటకుగాను పార్కులు & ఆట స్థలములలో అవుట్ డోర్ జిమ్ ఎక్విప్మెంట్స్ 180 సెట్స్ ను APMDP వారి అగ్రిమెంట్ నెం.4021/19-2018-CES SEC-APMDP, తేది.31-12-2018 ద్వారా M/s. Sansun Industries Pvt. Ltd., వారిచే ఏర్పాటు చేయుట జరిగినది.

దీనిలో భాగముగా విజయవాడ నగరపాలక సంస్థలో ఈ క్రింది ఆరు ప్రదేశములలో అవుట్ డోర్ జిమ్ ఎక్విప్మెంట్స్ ను ఏర్పాటు చేయుట జరిగినది.

1. కీప్ వెల్ పార్కు,
2. ఊర్మిళ సుబ్బారావు పార్కు,
3. జి.వి.యస్. శాస్త్రి పార్కు ,
4. నెల్సన్ మండేలా పార్కు,
5. APIIC కాలనీ పార్కు,
6. మదర్ థెరిస్సా పార్కు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు APMDP ప్రాజెక్ట్ ను నిలిపివేసినందువలన, APMDP ద్వారా చేయబడిన వివిధ ప్రాజెక్ట్స్ యొక్క చెల్లింపులను 110 పురపాలక మరియు నగరపాలక సంస్థల కమీషనర్లను, CDMA వారి A/c.No.38093907790, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, గుంటూరు వారికి బదలాయించవలసినదిగా G.O.Rt.No.216 of MA&UD, UBS డిపార్ట్మెంట్, తేది.08-04-2022 ద్వారా ఆదేశించడమైనది.

సదరు G.O.Rt.No.216 of MA&UD, UBS డిపార్ట్మెంట్, తేది.08-04-2022 ప్రకారము కమిషనర్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ వారు సర్క్యులర్ నెం.RoC No.22/12/2021/I, Dt.02-05-2022 ద్వారా విజయవాడ నగరపాలక సంస్థను రూ.39,95,040/-లను అవుట్ డోర్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్స్ యొక్క ఖర్చును CDMA బ్యాంక్ ఎకౌంటుకు జమ చేయవలసినదిగా ఆదేశించియున్నారు.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ నందు ఆంధ్రప్రదేశ్ పురపాలక అభివృద్ధి ప్రాజెక్ట్ (APMDP) ద్వారా ఏర్పాటు చేయబడిన అవుట్ డోర్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్స్ నిమిత్తము రూ.39,95,040/-లు కమిషనర్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ (CDMA) బ్యాంక్ ఎకౌంటు నెం.38093907790, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, గుంటూరు వారికి జమ చేయుటకు పరిపాలన ఆమోదము కొరకు గౌరవ స్థాయి సంఘము వారి ముందు ఉంచడమైనది.

[Rc.E3-PD3(Parks)-120599/2023]

13/186- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 59వ వార్డ్ అజిత్ సింగ్ నగర్‌లోని ఐకానిక్ పార్కును క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఐకానిక్ పార్క్ వద్ద టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణం కోసం ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన ఆదేశాల ప్రకారం టాయిలెట్ బ్లాక్‌ల నిర్మాణం కోసం తయారు చేయబడిన ప్రతిపాదనను రూ.49.91 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of Toilet Blocks (2 No's) at Iconic Park ward-59 Ajith Singh Nagar in Circle-II area. | 49.91 |

పైన పేర్కొనబడిన అంచనా విలువ రూ.49.91 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.E3-PD3(Parks)-119994/2023)

14/187- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ నందు ESI హాస్పిటల్ ఎదురుగా వున్న హిందూ శ్మశాన వాటిక నందు బెడ్స్ పూర్తిగా శిధిలావస్థలో వున్నాయి మరియు పై వున్న రూఫ్ కూడా పూర్తిగా శిధిలము అయిపోయింది మరియు కరోనా టైమ్ లో వున్న ఆ బెడ్స్ సరిపోక ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు మరియు నూతనముగా 6 బెడ్స్ నిర్మించి వున్న వాటికి మరమ్మతులు చేయవలసిందిగా స్థానిక ప్రజలు కోరడమైనది.

ఇందు నిమిత్తం 3వ డివిజను కార్పొరేటరు గారు ESI హాస్పిటల్ ఏదురుగా వున్న హిందూ శ్మశాన వాటిక నందు బెడ్స్ ఏర్పాటు చేయవలసిందిగా కమిషనరు గారిని కోరియున్నారు.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన హిందూ శ్మశాన వాటిక నందు బెడ్స్ ఏర్పాటు చేయుటకు అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Providing G I Colour coated sheet and Repairs to Fire Brick Beds, Additional Beds at wood crematorium opp. ESI Hospital in 3rd Division. | 28,50,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.28,50,000/-లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-121563/2023)

15/188- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో వున్న 3వ డివిజన్ లో నాగార్జున నగర్ కాలనీలో అంతర్గత రోడ్లు 1, 2 మరియు 3 క్రాస్ రోడ్లు పూర్తిగా పాడైపోవుట వలన వర్షాకాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్లలో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తం 3వ డివిజను కో-ఆప్షన్ మెంబర్ గారు నాగార్జున నగర్ కాలనీలో అంతర్గ రోడ్లు 1, 2 మరియు 3వ క్రాస్ రోడ్లకు సి.సి రోడ్లు వేయవలసిందిగా కమిషనరు గారిని, మేయరు గారిని కోరియున్నారు.

కావున ఎగ్జిక్యూటీవ్ అధికారివారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No. | Name of the Work | Est . Amt. in Rupees. |
|---|---|---|
| 1 | Providing C.C Road to Nagarjuna nagar 1st, 2nd and balance 3rd cross roads in 3rd division. | 23,73,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.23,73,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3-121572/2023)

16/189- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న రాణిగారితోట 18వ డివిజన్ నందు ఉన్న సంగుల పేరయ్య వీధి మరియు తమ్మిన పోతురాజు వీధి రోడ్డులో కొత్తగా డ్రైనేజీ లైన్ మరియు వాటర్ పైప్ లైన్ వేయడం వల్ల ప్రస్తుతం ఉన్నరోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది. సదరు రోడ్డు నందు వర్షపు నీరు నిలుస్తున్న కారణంగా గుంతలమయంగా మారింది మరియు రాత్రి సమయము నందు తరుచుగా వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయి కావున వెంటనే C.C రోడ్డు నిర్మించవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ గారు తమ లేఖ నందు పేర్కొన్నారు.

కావున సదరు లేఖ అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను ఈ క్రింది విధముగా తయారుచేయుట జరిగినది.

| S.No. | Division | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|---|
| 1 | 18 | Laying of C.C Road for Sangula Perraya Street and Thammina pothuraju Street at Ranigarithota in 18th division. | 48.78 |
| | | **Total** | **48.78** |

కావున సదరు పని చేపట్టుటకు తయారు చేసిన అంచనా వ్యయము రూ.48.78 లక్షలను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయు నిమిత్తం మరియు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.

(Rc.EE-III/121648/2023)

17/190- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో 2వ డివిజన్ నందు వివిధ ప్రదేశములలో పూర్తిగా పాడైపోయిన డ్రైనేజి పైపు లైన్లను మార్చవలసినదిగా డివిజన్ కార్పొరేటర్ గారు కోరియున్నారు.

ఇందు నిమిత్తము గౌరవ కమిషనర్ గారి ఆదేశములను అనుసరించి SWG పైప్ లైన్ ఏర్పాటుకు గాను అంచనాలను తయారు చేయగా రూ.44.90 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount in Lakhs |
|---|---|---|
| 1 | Repairs and Relaying of Damaged portions of Existing UGD Sewer Pipe line at various hill area places in Gunadala in 2nd division. | 44.90 |
| | **Total** | **44.90** |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.44.90 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-121106/2023)

18/191- విజయవాడ నగరపాలక సంస్థ తూర్పు నియోజకవర్గంలో సర్కిల్-3 పరిధిలో యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ గారు ప్రొసీడింగ్స్ నెం.12/1159/2022, తేది.11.11.2022న రెవెన్యూ వార్డు 10, బ్లాక్ నెం.11, NTS నెం.66 లో 10 సెంట్లు స్థలమును Urdhu-Ghar-Cum-Shadikhana (G+1) భవనం నిర్మాణానికి కేటాయించడం జరిగినది.

ఇందు నిమిత్తం విజయవాడ నగర పాలక సంస్థ కమీషనరు గారు తూర్పు నియోజకవర్గం సర్కిల్-3 పరిధిలో R&B క్వార్టర్సు ప్రక్కన కేటాయించిన స్థలములో Urdhu-Ghar-Cum-Shadikhana (G+1) భవనం నిర్మించుటకు రూ.100 లక్షలతో అంచనాలు తయారు చేయడం జరిగినది మరియు ఈ క్రింద వ్రాయబడిన CR.No.MC/2023-2024/285, dt.31.07.2023తో కౌన్సిల్ వారి ఆమోదం పొంది యున్నది.

ఇందు నిమిత్తం 19వ డివిజన్ కార్పొరేటరు గారి రిప్రజెంటేషన్ లెటర్, గౌరవనీయులైన మేయరు గారి ఆదేశముల మేరకు తూర్పు నియోజకవర్గం సర్కిల్-3 పరిధిలో R&B క్వార్టర్సు ప్రక్కన కేటాయించిన స్థలములో Shadikhana అదనపు భవనం నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఆదేశములు ఇచ్చియున్నారు.

కావున గౌరవనీయులైన మేయరు గారి ఆదేశముల మేరకు 19వ డివిజన్ లో వున్న R&B క్వార్టర్స్ ప్రక్కగా యన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ గారు కేటాయించిన స్థలములో సుమారుగా 650 చదరపు అడుగులతో Shadikhana అదనపు భవనము నిర్మించుటకు అంచనాలు తయారు చేయడం జరిగినది. పైన తెలిపిన Shadikhana అదనపు భవనము నిర్మించుటకు అగు అంచనా వ్యయముల వివరములను ఈ క్రింది పట్టికలో పొందుపరచడమైనది.

| S. No. | Name of Work | Est Amt. Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Construction of Building Extension for Shadikhana at R&B Quarters Besides site in 19th Division of East constituency, Vijayawada. | 49.95 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.49.95 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు ఉంచడమైనది.

(Rc.EE3-121226/2023)

19/192- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల జి.యస్. రాజు రోడ్డు రైల్వే స్టేషన్ నుంచి ఏలూరు రోడ్డు మరియు బందరు రోడ్డుకు వెళ్ళే ప్రయాణీకులకు ప్రధాన రహదారి అయినందున నిత్యం అత్యంత ట్రాఫిక్ రాకపోకలు జరిగే రోడ్డు బి.టి. లేయరు బాగా పాడై గుంతలు పడుట వలన ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. కావున సదరు జి.యస్.రాజు రోడ్డుకు (ఏలూరు లాకులు నుంచి సాంబమూర్తి రోడ్డు కూడలి వరకు) బి.టి. రెన్యువల్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు జి.యస్.రాజు రోడ్డుకు బి.టి. రెన్యువల్ చేయుట కొరకు రూ.47.66 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of Work | Est Amt. Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Renewal of BT Surface with hot mix process to GS Raju road from Eluru locks to Sambamurthy road Junction in Works Division-II. | 47.66 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-121478/2023)

20/193- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-2 పరిధిలో గల జి.యస్. రాజు రోడ్డు బస్టాండ్ మరియు గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లేవారికి ప్రధాన రహదారి అయినందున నిత్యం అత్యంత ట్రాఫిక్ రాకపోకలు జరిగే రోడ్డు బి.టి. లేయరు బాగా పాడై గుంతలు పడుట వలన ప్రయాణీకుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నది. కావున సదరు జి.యస్.రాజు రోడ్డుకు (గవర్నమెంట్ ఆసుపత్రి నుంచి సాంబమూర్తి రోడ్డు కూడలి వరకు) బి.టి. రెన్యువల్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు రోడ్డుకు బి.టి. రెన్యువల్ చేయుట కొరకు రూ.45.86 లక్షలతో అంచనాలను తయారు చేయటమైనది.

| S. No. | Name of Work | Est Amt. Rs. in Lakhs |
|---|---|---|
| 1 | Renewal of BT Surface with hot mix process to GS Raju road from GGH to Sambamurthy road Junction in Works Division-II. | 45.86 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.
(Rc.E11-121479/2023)

21/194- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 53వ డివిజన్ నందు నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి కోమల విలాస్ వరకు గల కె.టి.రోడ్డు వాటర్ మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్స్ వేయటం వలన రోడ్డు పూర్తిగా బాగా దెబ్బ తిన్నది. దీనివలన ప్రజలు మరియు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి కోమల విలాస్ వరకు గల కె.టి.రోడ్డు కు B.T రోడ్డు వేయుటకు స్థానిక కార్పొరేటర్ గారు కోరియున్నారు.

కావున కార్పొరేటర్ గారు కోరిన ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2023-24 రేట్ల ప్రకారము రూ.38.97 లక్షలు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | నెహ్రూ బొమ్మ సెంటర్ నుంచి కోమల విలాస్ వరకు గల కె.టి.రోడ్డు కు B.T రోడ్డు వేయుటకు. | 38.97 |
| | మొత్తము | 38.97 |

సదరు ఖర్చును అనగా రూ.38.97 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-121652/2023)

22/195- గౌరవ మంత్రి వర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారు D.O. Letter No.328/MLA(VJA-West)/ 2022, Dt: 06-01-2023 లో విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో ఉన్న 44వ డివిజన్ నాగేంద్ర స్వామి గుడి 4 పిల్లర్స్ సెంటర్ వద్ద కొండ పై భాగమున గల ఖాళీ స్థలము నందు కమ్యూనిటి హాల్ నిర్మించవలసిందిగా ఆదేశించియున్నారు. మొత్తం ఖాళీ స్థలము 205 చ.మీటర్లు గాను కమ్యూనిటి హాల్ 78 చ.మీటర్లు స్థలములో ప్రతిపాదించడమైనది.

కావున గౌరవ మంత్రివర్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారి ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనా తయారు చేయగా రూ.36.58 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 44వ డివిజన్ నాగేంద్ర స్వామి గుడి 4పిల్లర్స్ సెంటర్ వద్ద గల ఖాళీ స్థలము నందు కమ్యూనిటి హాల్ నిర్మించుటకు (6.00 x 12.00m). | 36.58 |
| | మొత్తము | **36.58** |

అంచనా విలువ రూ.36.58 లక్షల CMDF Grants నందు నిధులు లేకపోవడం వలన గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస్ గారి ఆదేశముల ప్రకారము సదరు

మొత్తం రూ.36.58 లక్షలు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కోరుచు స్టాండింగ్ కమిటి వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-104112/23)

23/196- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 38వ డివిజన్ లో గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు మరియు గౌరవ 38వ డివిజన్ కార్పొరేటర్ గారు ది.14-11-2023న పర్యటించినారు. వార్డు పర్యటనలో అజీం వీధిలో C.C రోడ్డు నిర్మించాల్సిందిగా పశ్చిమ నియోజకర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాసరావు గారు ఆదేశించినారు. కావున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించి తదనుగుణంగా నూతన C.C రోడ్డు నిర్మాణమునకు అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.23.64 లక్షలు వచ్చి యున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 38వ డివిజన్ లోని అజీం వీధిలో C.C రోడ్డు నిర్మాణము గురించి.<br>రోడ్డు పొడవు – 190 మీటర్లు<br>వెడల్పు – 5 మీటర్లు | 23.64 |
| | మొత్తము | 23.64 |

అంచనా విలువ రూ.23,64,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-121649/2023)

24/197- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 56వ డివిజన్ పర్యటనలో భాగంగా గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు మరియు గౌరవ మేయర్ గారు, 56వ డివిజన్ నందు ఎర్రకట్ట ర్యాంప్ డౌన్ నుంచి రైల్వే గేట్ వరకు వున్న మెయిన్ రోడ్డుకు B.T లేయర్ వేయుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులను ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.31,27,000/- (ముప్పై ఒక్క లక్షల ఇరవై ఏడు వేల రూపాయలు) వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 56వ డివిజన్ నందు ఎర్రకట్ట ర్యాంప్ డౌన్ నుంచి రైల్వే గేట్ వరకు వున్న మెయిన్ రోడ్డు కు B.T లేయర్ వేయుట.<br>పొడవు – 925 మీటర్లు -- వెడల్పు – 7.00 మీటర్లు | 31.27 |
| | మొత్తము | 31.27 |

అంచనా విలువ రూ.31,27,000/- (ముప్పై ఒక్కలక్షల ఇరవై ఏడు వేల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-121645/23)

25/198- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధి లోని 52వ డివిజన్ లో మాకిన వారి వీధి డోర్ నెం.9-17-22 బిల్డింగ్ ముందు గల రిటైనింగ్ వాల్ శిధిలావస్థకు చేరియున్నది. దాని వలన కొండ చరియలు క్రిందకు జారి పైన తెలుపబడిన భవనము మరియు పరిసర భవనములు కూలే ప్రమాదమున్నది. కావున ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు ఆ ప్రాంతాన్ని సందర్శించి తదనుగుణంగా నూతన రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.23.00 లక్షలు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 52వ డివిజన్ మాకిన వారి వీధి డోర్ నెం.9-17-22 భవనము ముందు నూతన రిటైనింగ్ వాల్ నిర్మాణము గురించి.<br>రిటైనింగ్ వాల్ పొడవు – 25 మీటర్లు | 23.00 |
| | మొత్తము | 23.00 |

అంచనా విలువ రూ.23,00,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-121646/2023)

26/199- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 49వ డివిజన్ పర్యటనలో గౌరవ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు మరియు గౌరవ మేయర్ గారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా, 49వ డివిజన్ కొండూరు వారి వీధిలో కొండపైన రిటైనింగ్ వాల్ నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసిందిగా ఉన్నతాధికారులు ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.37,57,000/- (ముప్పై ఏడు లక్షల యాభై ఏడు వేల రూపాయలు) వచ్చియున్నది.

| Sl.No. | Name of the Work | Estimate Amount Rs. in Lakhs |
|---|---|---|
| 1 | 49వ డివిజన్ లో కొండూరు వారి స్ట్రీట్ నందు రిటైనింగ్ వాల్ నిర్మించుటకు - పొడవు 23 మీటర్లు, ఎత్తు 8 మీటర్లు | 37.57 |
| | మొత్తము | 37.57 |

అంచనా విలువ రూ.37,57,000/- (ముప్పై ఏడు లక్షల యాభై ఏడు వేల రూపాయలు) విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-118403/23)

27/200- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-11-2023 నుండి ది.30-11-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**ది.15-12-2023వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశము**

***

28/201- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము మరియు చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను ది.30-11-2023న టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ఈనాడు దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలము నోటీసు ప్రకారము ది.14-12-2023వ తేది సాయంత్రము 4.00 గం.లకు టెండరు కమిటీ ఆధ్వర్యములో బహిరంగ వేలము నిర్వహించడమైనది. టెండరు నందు పాల్గొనిన టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండర్ల నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ వివరములు ఈ క్రింది పట్టికలో చూపటమైనది.

కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము, చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము:

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | బహిరంగ వేలములో కోట్ చేసిన మొత్తము రూ. | సీల్ టెండరులో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | Panuku Phaneendra Doondi, S/o. Chenna Kesava Rao, D.No.9-49-9, Kummari Street, Near Pandu Rangaswamy Temple, Kothapet, VJA-1. | 9,99,000/- | 10,06,500/- | 10,07,000/- | 2,50,000/- CBI, 161809, 11-12-23 | సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము ఆఫర్ చేసిన టెండరుదారుడు |
| 2 | Maguluri Rosibabu, S/o. Guravaiah, D.No.6-1/5-14, Vandanamvari Street, Prizer Pet, VJA-1. | | 10,05,500/- | 10,00,000/- | 2,50,000/- HDFC, 000701, 13-12-23 | -- |

శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ, S/o.పి.చెన్నకేశవరావు గారు సీల్డ్ టెండరు నందు రూ.10,07,000/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.8,000/-లు అదనముగా ఉన్నది. శ్రీ పణుకు ఫణీంద్ర డూండీ గారు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తము రూ10,07,000/-లు ఆఫర్ చేసినందున, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.2,51,751/-లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి కె.బి.యన్. సెల్లార్ పార్కింగు ప్రదేశము మరియు చిట్టూరి కాంప్లెక్స్ రోడ్ సైడ్ పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు లీజుకిచ్చుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.N2-104638/2023 – E.No.30648)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 15-12-2023**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.15-12-2023 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.15-11-2023న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/174 | ధృవీకరించడమైనది. |
| 2/175 | ఆమోదించడమైనది. |
| 3/176 | వాయిదా వేయడమైనది. |
| 4/177 | ఆమోదించడమైనది. |
| 5/178 | ఆమోదించడమైనది. |
| 6/179 | ఆమోదించడమైనది. |
| 7/180 | ఆమోదించడమైనది. |
| 8/181 | ర్యాటిఫై చేయడమైనది. |
| 9/182 | ఆమోదించడమైనది. |
| 10/183 | ఆమోదించడమైనది. |
| 11/184 | ఆమోదించడమైనది. |
| 12/185 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 13/186 | ఆమోదించడమైనది. |
| 14/187 | ఆమోదించడమైనది. |
| 15/188 | ఆమోదించడమైనది. |
| 16/189 | ఆమోదించడమైనది. |
| 17/190 | ఆమోదించడమైనది. |
| 18/191 | ఆమోదించడమైనది. |
| 19/192 | ఆమోదించడమైనది. |
| 20/193 | ఆమోదించడమైనది. |
| 21/194 | ఆమోదించడమైనది. |
| 22/195 | ఆమోదించడమైనది. |
| 23/196 | ఆమోదించడమైనది. |
| 24/197 | ఆమోదించడమైనది. |
| 25/198 | ఆమోదించడమైనది. |
| 26/199 | ఆమోదించడమైనది. |
| 27/200 | రికార్డు చేయడమైనది. |
| | **అదనపు అంశము:** |
| 28/201 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎంజెండా లోని 27/200 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.11.2023 నుండి 30.11.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1.11.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.11.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | జనరల్ ఫండ్స్ | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 15,31,16,518 | 14,58,71,982 | 29,89,88,500 | 20,90,34,927 | 8,99,53,573 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,71,82,088 | 96,11,400 | 5,67,93,488 | 1,03,17,736 | 4,64,75,752 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 19,15,67,245 | 8,69,40,550 | 27,85,07,795 | 8,55,06,144 | 19,30,01,651 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | 0 | 8,44,55,330 | 0 | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | ఇతర ఫండ్స్ | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 9,47,44,665 | 0 | 9,47,44,665 | 1,30,79,358 | 8,16,65,307 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 40,93,370 | 0 | 40,93,370 | 5,86,403 | 35,06,967 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.11.2023 నుండి 30.11.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (2)

| వ. సెం. | వివరములు | 1.11.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 30.11.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 23,01,525 | | 23,01,525 | | 23,01,525 |
| 32 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | | 87,63,000 | 87,63,000 | 60,00,391 | 27,62,609 |

| 1.11.2023 నుండి 30.11.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 11,33,91,519 |
| 2 | ఇతర పన్నులు | 4,72,16,368 |
| 3 | వృత్తి పన్ను | 1,61,06,392 |
| 4 | ట్రాన్స్ఫర్ డ్యూటీ | 2,96,16,915 |
| 5 | ఇతరములు | 2,64,81,338 |
| | **మొత్తం** | **23,28,12,532** |
| | **<u>ఖర్చులు</u>** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 13,38,27,865 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 35,60,672 |
| 3 | జీత భత్యములు | 43,48,831 |
| 4 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,35,200 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 27,60,954 |
| 6 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 3,67,524 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 61,73,822 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 13,86,878 |
| 9 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 7,01,213 |
| 10 | అక్కౌంట్స్ సెక్షన్ "సి" బిల్లులు | 9,870 |
| 11 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 28,42,883 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సి" బిల్లులు | 5,59,024 |
| 13 | పి. ఆర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 44,810 |
| 14 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 19,15,725 |
| 15 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 20,966 |
| 16 | వాయిస్ సెక్షన్ "సి" బిల్లులు | 11,00,443 |
| 17 | యు. సి. డి. సెక్షన్ "సి" బిల్లులు | 95,550 |
| 18 | లీగల్ సెల్ సెక్షన్ "సి" బిల్లులు | 54,000 |
| 19 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 1,55,185 |
| 20 | టెలిఫోన్ బిల్లులు | 2,32,891 |
| 21 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 2,54,93,957 |
| 22 | పెట్రోల్ కొనుగోలు | 5,97,943 |
| 23 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,48,550 |
| 24 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 9,68,231 |
| 25 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 9,31,940 |
| 26 | హడ్కో లోన్ చెల్లింపులు | 1,50,00,000 |
| 27 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 51,00,000 |
| | మొత్తము | **20,90,34,927** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.84480010201020010O1VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల నవంబర్ 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| వ.నెం. | వివరములు | మొత్తం (రూ.) |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,92,71,101 |
| 2 | WAPCOS (Quality Control) వారికి చెల్లింపులు | 50,14,053 |
| 3 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 12,20,990 |
| | **మొత్తము** | **8,55,06,144** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరి, 13/12/23
విజయవాడ నగరపాలక సంస్థ.

13/12/23
MD

supdt
13/12/23